బుధవారం 20-3-2024



‘పారదర్శకతతో పథకాలు అమలు చేస్తే చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందుతుంది’

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16 వెల: ₹ 5.50

సంపుటి: 16 సంచిక: 359

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL


ప్రపంచ స్థాయి షాపింగ్
అనుభూతి సరికొత్తగా ఇప్పుడు
మన BHEL సర్కిల్ లో
అద్భుతమైన ప్రారంభోత్సవ ఆఫర్లు
THE ONE STOP SHOP
1+1 OFFERS
COMBO OFFERS
ఇంకా మరెన్నో
CMR SHOPPING MALL
The joy of life
BHEL సర్కిల్
HP పెట్రోల్ బంక్ ప్రక్కన
FOLLOW US ON /cmrshoppingmallindia /cmrshoppingmall
శారీస్
1 ఫ్యాన్సీ శారీ ₹333
1 బ్రోకేడ్ శారీ ₹444
2 తమన్నా శారీస్ ₹555
3 యాపిల్ శారీస్ ₹555
1 సిల్క్ బ్రోకేడ్ శారీ ₹599
2 గాయత్రి శారీస్ ₹650
2 ఖాదీ శారీస్ ₹666
3 లెమన్ టిఫాన్ శారీస్ ₹666
2 అనుష్క శారీస్ ₹700
3 ముస్కాన్ శారీస్ ₹777
2 పుష్ప శారీస్ ₹799
2 సిల్వర్ లైన్ శారీస్ ₹800
2 అరుపుకోట్టై శారీస్ ₹899
2 కుంభకోణం శారీస్ ₹999
2 ధర్మవరం పట్టు ₹2950
2 ఉప్పాడ పట్టు ₹2999
2 అక్షయ పట్టు ₹4000
2 సాముద్రిక పట్టు ₹5500
కిడ్స్ వేర్
2 గర్ల్స్ టీ-షర్ట్స్ ₹249
2 బాయ్స్ క్యాజువల్ షర్ట్స్ ₹449
2 గర్ల్స్ నైట్ సూట్స్ ₹599
2 బాయ్స్ టీ-షర్ట్స్ ₹299
2 గర్ల్స్ కాటన్ ఫ్రాక్స్ ₹499
2 బాయ్స్ జీన్స్ ₹799
2 గర్ల్స్ ప్లాజో ₹349
2 బాయ్స్ బాబా సూట్స్ ₹499
2 బాయ్స్ కాటన్ ట్రౌజర్స్ ₹799
2 గర్ల్స్ కాప్రి ₹349
2 గర్ల్స్ స్కర్ట్స్ ₹399
2 గర్ల్స్ హొసరీ ఫ్రాక్స్ ₹549
2 గర్ల్స్ ప్లాజో సెట్ ₹999
మెన్స్ వేర్
1 మెన్స్ టీ-షర్ట్స్ ₹149
3 మెన్స్ టీ-షర్ట్స్ ₹599
2 మెన్స్ క్యాజువల్ షర్ట్స్ ₹899
3 వైట్ ఫార్మల్ షర్ట్స్ ₹899
3 మెన్స్ ఫార్మల్ ట్రౌజర్స్ ₹999
5 మెన్స్ ఫార్మల్ షర్ట్స్ ₹999
3 మెన్స్ కాటన్ ట్రౌజర్స్ ₹1199
2 మెన్స్ జీన్స్ ₹1499
ఉమెన్స్ వేర్
3 లేడీస్ చున్నీ ₹99
2 లేడీస్ కుర్తా ₹199
2 లేడీస్ లెగ్గింగ్స్ ₹199
2 లేడీస్ నైటీస్ ₹399
2 లేడీస్ కులోట్స్ ₹499
2 లేడీస్ కుర్తాస్ ₹499
2 కాటన్ డ్రెస్ మెటీరియల్ ₹555
2 ఫ్లైట్ కట్ చుడీదార్ ₹666
3 ఫ్రాక్ కుర్తా ₹777
2 లేడీస్ వెస్టర్న్ డ్రెసెస్ ₹799
2 డ్రెస్ మెటీరియల్ ₹888
3 డ్రెస్ మెటీరియల్ కాంబో ప్యాక్ ₹999
2 లేడీస్ స్కర్ట్స్ ₹999
2 పాటియాలా చుడీదార్ ₹1599
2 ఫ్యాన్సీ గాగ్రా ₹1599
2 ఖల్లీ చుడీదార్ ₹1999
2 నారాయణపేట గాగ్రా ₹1999
*CONDITIONS APPLY
కాస్మెటిక్స్ FLAT 10% OFF
పిల్లోస్ 1+1 ₹199
ఫుట్‌వేర్ FLAT 10% OFF
బి మిల్స్ బెడ్ షీట్స్
BUY 2 ₹299
6x6 ₹666
• చీరలు • చుడీదార్స్ • గాగ్రాస్ • ఉమెన్స్ వేర్ • మెన్స్‌వేర్ • కిడ్స్ రెడీమేడ్స్ • కాస్మెటిక్స్ • ఫుట్ వేర్ | ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ

లోక్‌సభ ఎన్నికలు.. సమన్వయంతో ముందుకు..

- కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులు
- నినియోజకవర్గంలో ప్రస్తుతం 7,15,540 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడి
- ఓటరు జాబిత సవరణ అనంతరం ఓటర్లు మరింత పెరిగే అవకాశం
- 582 ప్రధాన పోలింగ్‌బూత్‌లు, 10 అనుబంధ బూత్‌లను ఏర్పాటు చేస్తాం
- అన్ని విభాగాల అధికారులు పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని ఆదేశం

కుత్బుల్లాపూర్: లోక్‌సభ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులు అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో ఆయన ఈఆర్‌ఓలు, బీఎల్‌ఓలు, సెక్టోరియల్, పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు.

సెక్టోరియల్ ప్రాంతాల్లో గట్టి నిఘా..

◆ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కోడ్ ఉల్లంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా నామినేషన్ల దాఖల మొదలుకుని ఉపసంహరణ, ఓటింగ్, ఫలితాలు వెలువడేంత వరకు అధికారులు వారికి కేటాయించిన సెక్టోరియల్ ప్రాంతాల్లో గట్టి నిఘా పెట్టాలన్నారు.



సమావేశానికి హాజరైన బీఎల్‌ఓలు, పోలీసులు, అధికారులు

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాం..

◆ ఇప్పటికే గొడవలకు ఆస్కారమున్న పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఈఆర్‌వో నరసింహ, జీడిమెట్ల, దుండిగల్, పేట్‌బషీరాబాద్, బాచుపల్లి, జగద్గిరిగుట్ట పీఎస్‌ల సీఐలు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పెరిగిన పోలింగ్ కేంద్రాలు..

◆ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య 7 లక్షల 15వేల 540కు చేరడంతో 582 ప్రధాన పోలింగ్ బూత్‌లు, 10 అనుబంధ బూత్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు పులి సైదులు తెలిపారు. అయితే ఓటర్ల జాబితాలో సవరణల తదనంతరం తుది జాబితా సిద్ధం చేయనున్నామని పేర్కొన్నారు. దీంతో ఓటర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి పులి సైదులు

◆ 2019 పార్లమెంట్ ఎన్నికల సమయంలో 5,60,096 ఓటర్లకు ఉంటే అప్పట్లో 471 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. తాజాగా ఓటర్ల సంఖ్య 7,15,540 కు చేరడంతో 592 పోలింగ్ బూత్‌లను అందుబాటులో ఉంచనున్నారు.

◆ గతంతో పోలిస్తే 1 లక్ష 55 వేల 444 మంది ఓటర్లు అదనంగా ఓటర్లు పెరగడంతో దానికి తగ్గట్టుగా ఎన్నికల ఏర్పాట్లను చేయనున్నారు. ఈ ఓటర్లలో పురుషులు 3,73,676 మంది, మహిళలు 3,41,704 మంది, ఇతరులు 160 మంది ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

వృద్ధులకు ఇంటి వద్దనే ఓటింగ్..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 85 ఏళ్లు పైబడిన వృద్ధులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక సౌలభ్యం కల్పించింది. మొత్తం 2,060 మంది ఉన్న వృద్ధులకు ఇంటి వద్దనే ఓటు వేసేలా చర్యలు తీసుకోనున్నారు. పోస్టల్ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికల సిబ్బంది వృద్ధుల ఇంటికే వెళ్లి వారి ఓటును నమోదు చేయనున్నారు. ఈ విషయంపై త్వరలోనే ప్రత్యేక సమావేశం నిర్వహించి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించనున్నారు.

రెండు నెలలుగా మురుగు పరుగు



సినీ ప్లానెట్ నుంచి ఉమామహేశ్వరకాలనీకి వెళ్లే రోడ్డు చిన్నపాటి కుంటను తలపిస్తున్న దృశ్యం

కుత్బుల్లాపూర్: కొంపల్లి సినీ ప్లానెట్ నుంచి ఉమామహేశ్వరకాలనీకి వెళ్లే దారిలో ప్రధాన రోడ్డుపై డ్రైనేజీ పొంగిపొర్లుతోంది. రెండు నెలలుగా డ్రైనేజీ రోడ్డుపై పారుతుందని బంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ రోడ్డు మీదుగా వివిధ కళాశాలలు, ఆయా కాలనీలా ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఇకనైనా అధికారులు స్పందించి డ్రైనేజీ లీకేజీని అరికట్టాలని కోరుతున్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న కాలనీల ప్రతినిధులు

కుత్బుల్లాపూర్: ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. మంగళవారం దుండిగల్ మున్సిపల్ పరిధి శంభీపూర్‌లోని కార్యాలయంలో ఎమ్మెల్సీని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శుభ కార్యాలకు రావాల్సిందిగా కోరుతూ పలువురు ఎమ్మెల్సీకి ఆహ్వాన పత్రికలను అందజేశారు.

విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని వినతి

నిజాంపేట్: శ్రీసంత్ సేవాలాల్ మహరాజ్, జగదాంబ మాత ఆలయానికి విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని మంగళవారం బంజారా సేవా సంఘం కమిటీ సభ్యులు కూకట్‌పల్లి ఏడీఈ ప్రసాద్ రాథోడ్‌కు వినతి పత్రం అందజేశారు. నిజాంపేట్‌లో నిర్మించబోతున్న ఆలయం సమీపంలో విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. ఈ విషయమై తగిన పరిష్కారం చూపాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఏడీఈ కింది స్థాయి అధికారులతో మాట్లాడి స్తంభాలను ఏర్పాటు చేయిస్తానని తెలిపినట్లు సంఘం సభ్యులు తెలిపారు. సంఘం సభ్యులు సంతోష్ నాయక్, బ్యాంక్ రవి, వినోద్ నాయక్, రవి నాయక్, జయ పాండు నాయక్ తదితరులు ఉన్నారు.



కూకట్‌పల్లి ఏడీఈ ప్రసాద్ రాథోడ్‌ను కలిసిన బంజారా సేవా సంఘం కమిటీ సభ్యులు

ఉచిత భగవద్గీత తరగతులు

చింతల్: శ్రీ ధర్మశాస్త్ర సేవా సమితి భాగ్యనగర్ ఆధ్వర్యంలో ఉచిత భగవద్గీత తరగతులను నిర్వహించనున్నట్లు శ్రీ ధర్మశాస్త్ర సేవా సమితి భగత్‌సింగ్‌నగర్ కమిటీ ఓ ప్రకటనలో తెలిపింది. శనివారం సాయంత్రం 6:30 గంటల నుంచి 8 గంటల వరకు, ఆదివారం ఉదయం 8:30గంటల నుంచి 10గంటల వరకు హరిహర క్షేత్రంలో ఈ తరగతులను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. వివరాలకు 9059663440, 9949236133.

పెరిగిన ఇసుక ధరలను అదుపు చేయాలి

కుత్బుల్లాపూర్: పెరిగిన ఇసుక ధరలను అదుపు చేసి భవన నిర్మాణ రంగాన్ని కాపాడాలని తెలంగాణ రాష్ట్ర భవన, ఇతర నిర్మాణ రంగా కార్మిక ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చిన్నారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం షాపూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం 27మంది కార్మికులు భవన నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక ధరలు పెరగడంతో నిర్మాణ రంగం మందగించిందన్నారు. జనవరి నెలలో టన్ను ఇసుక రూ.1500 ఉండగా ప్రస్తుతం రూ.3వేల పెరిగిందన్నారు. దీంతో భవనాల నిర్మాణాలు నిలిచిపోయి నిర్మాణ కార్మికులు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇసుక ధరలను నియంత్రించి భవన నిర్మాణ రంగాన్ని కాపాడటంతో పాటు కార్మికులకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కృష్ణ, ప్రధాన కార్యదర్శి మల్లేష్, ఉపాధ్యక్షులు అదాంబాబు, వాసుదేవరెడ్డి, పరశుమామరెడ్డి, బాబురావు, కోశాధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చిన్నారావు, సంఘం సభ్యులు

ఆలయ అభివృద్ధిలో ప్రతిఒక్కరూ పాలు పంచుకోవాలి



దూలపల్లిలోని మల్లికార్జునస్వామి ఆలయానికి కుర్చీలు అందజేసిన చింతల నాగరాజు

సుభాష్‌నగర్: కొంపల్లి మున్సిపాలిటీ దూలపల్లికి చెందిన రైతు చింతల నాగరాజు మంగళవారం స్థానికంగా ఉన్న మల్లికార్జున స్వామి ఆలయానికి 50 కుర్చీలు అందజేశారు. అదే విధంగా 50 మంది మహిళా భక్తులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చింతల పెంటయ్య, నర్సింహ, భిక్షపతి, గురాల రమేష్, వెంకటేష్, శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రధాని మోదీని కలవడం సంతోషంగా ఉంది'

సుభాష్‌నగర్: ప్రధాన నరేంద్ర మోదీని కలవడం ఎంతో సంతోషంగా ఉందని సుభాష్ నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కంది శ్రీరాములు అన్నారు. ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటన అనంతరం ఢిల్లీ వెళ్తుండగా మంగళవారం బేగంపేట విమానాశ్రయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఒక సాధారణ కార్యకర్త దేశ ప్రధానిని కలవడం గర్వించదగ్గ విషయమని కంది శ్రీరాములు పేర్కొన్నారు.



ప్రధాని మోదీకి వీడ్కోలు పలుకుతున్న కంది శ్రీరాములు తదితరులు

నూతి శ్రీకాంత్‌గౌడ్‌కు శుభాకాంక్షలు



నూతి శ్రీకాంత్‌గౌడ్‌ను సత్కరిస్తున్న భరత్‌గౌడ్

జగద్గిరిగుట్ట: తెలంగాణ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన నూతి శ్రీకాంత్‌గౌడ్‌ను పలువురు కలిసి అభినందనలు తెలిపారు. టీపీసీసీ ఓబీసీ విభాగం రాష్ట్ర జాయింట్ కో-ఆర్డినేటర్ గడ్డమీది భరత్‌గౌడ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ సమీర్‌ఖాన్, రాజు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మనూలో సోషల్ వర్క్ డే

రాయదుర్గం: అట్టడుగువర్గాల స్థితిగతులను మెరుగుపర్చడంలో సామాజిక కార్యకర్తలు ముఖ్య భూమిక పోషిస్తున్నారని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఎం.డి. షాహిద్ రజా పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని ఉర్దూ విశ్వవిద్యాలయంలోని సోషల్‌వర్క్ విభాగం ఆధ్వర్యంలో 'మనూ' సోషల్ వర్క్ క్లబ్ (ఎల్ డబ్ల్యూసి) పర్యవేక్షణలో ప్రపంచ సామాజిక కార్య దినోత్సవాన్ని 'పరివర్తన మార్పు కోసం భాగస్వామ్య భవిష్యత్తు' అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యూసీ కార్యదర్శి మహ్మద్ ఆరిఫ్ మాట్లాడుతూ సోషల్ వర్క్ డే ప్రాముఖ్యత, చారిత్రక సందర్భం గురించి వివరించారు. అనంతరం నజీర్ కలీమ్, అబ్దుల్ మజీద్, హంజామన్నన్ చదివిన కవితలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం క్విజ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో తస్మియా ముక్తియార్ అహ్మద్, డాక్టర్ అబుల్ సలీమ్‌ఖాన్, ఎండీ ఇస్రార్ ఆలమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న నగల బ్యాగ్ అప్పగింత

నిజాంపేట్: పోగొట్టుకున్న నగల బ్యాగ్‌ను బాధిత మహిళకు బాచుపల్లి పోలీసులు రెండు గంటల వ్యవధిలోనే తిరిగి అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా రాపర్తినగర్‌కు చెందిన తిరుమల కవిత మంగళవారం బాచుపల్లిలో నివాసముంటున్న తన కూతురు వచ్చేందుకు ప్రగతినగర్‌లో బస్సు ఎక్కి బాచుపల్లిలోని విజేత సూపర్ మార్కెట్ వద్ద ఉన్న బస్టాప్‌లో దిగింది. బస్సు దిగే హడావుడిలో కవిత బ్యాగ్‌ను మరిచిపోయింది. అందులో 4 తులాల బంగారు ఆభరణాలు ఉండటంతో వెంటనే బాచుపల్లి పోలీసులను ఆశ్రయించింది. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు బస్సు వివరాలను సేకరించి రెండు గంటల వ్యవధిలోనే నగలతో సహా బ్యాగ్‌ను బాధిత మహిళకు అప్పగించారు. పోలీస్ సిబ్బంది చూపిన చొరవను కూకట్‌పల్లి ఏసీపీ ప్రశంసించారు.



నగల బ్యాగ్‌ను కవితకు అప్పగిస్తున్న పోలీసులు

హస్తగత వ్యూహం!

కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమవుతున్న ఇతర పార్టీల కార్పొరేటర్లు, కౌన్సిలర్లు

- త్వరలో కాంగ్రెస్‌లోకి నిజాంపేట్ మేయర్ నీలా గోపాల్‌రెడ్డి!
- మాజీ మంత్రి ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డితో చర్చలు

నిజాంపేట్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలను హన్మంత్‌రెడ్డి ద్వితీయ శ్రేణి నాయకులను ఇప్పటికే పార్టీలో చేర్పించే విధంగా తన ప్రయత్నాలను ముమ్మరం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. మల్కాజిగిరి ఎంపీ స్థానంలోని నియోజకవర్గాల్లో అన్నింటికంటే కుత్బుల్లాపూర్‌లో సుమారు ఏడు లక్షల పైచిలుకు ఓటర్లు ఉండటంతో ఈ నియోజకవర్గం ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో అన్ని పార్టీలోని ఎంపీ అభ్యర్థులు ఇక్కడ ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు. కుత్బుల్లాపూర్‌లోని గాజుల రామారం సర్కిల్, కుత్బుల్లాపూర్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీల్లో బీఆర్‌ఎస్ నాయకులే అత్యధికంగా కార్పొరేటర్లు, కౌన్సిలర్లుగా ఉన్నారు.

మెజారిటీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధం

ఈ ప్రజాప్రతినిధుల్లో మెజారిటీ మంది ప్రస్తుతం కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమవుతున్నారు. ఒకవేళ ఇదే జరిగితే కుత్బులాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడే అవకాశం ఉంది. కాగ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పట్నం సునీత మహేందర్‌రెడ్డిని ప్రకటించనున్నట్లు ఆ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. దీంతో మాజీ మంత్రి ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులతో మంతనాలు జరుపుతూ కాంగ్రెస్ పార్టీకి ఆహ్వానిస్తున్నారు.

మహేందర్‌రెడ్డితో జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్ల భేటి.!

కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలోని కార్పొరేటర్లు కె.జగన్, మంత్రి సత్యనారయణ, సురేశ్‌రెడ్డి, రావుల శేషగిరిలు ఇటీవల మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డితో సమావేశం అయినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో చేరితే అన్ని విధాల తాను అండగా ఉంటానని మహేందర్‌రెడ్డి వారికి హామీ ఇచ్చినట్లు సమాచారం. ఓ వైపు మైనంపల్లి హన్మంత్‌రావు సైతం ఈ కార్పొరేటర్లతో టచ్‌లో ఉన్నట్లు సమాచారం. అయితే ఈ నలుగురు కార్పొరేటర్లు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు అత్యంత నమ్మకమైన వ్యక్తులుగా ఉన్నారు.

అదే దారిలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు...

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సైతం మొత్తం 33 మంది కార్పొరేటర్లు ఉన్నారు. అందులో 28 బీఆర్‌ఎస్‌కు చెందిన కార్పొరేటర్లు ఉండగా 5 గురు స్వతంత్ర కార్పొరేటర్లు ఉన్నారు. బీఆర్‌ఎస్‌కు చెందిన మెజారిటీ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సన్నద్ధం అవుతున్నారు. ఇటీవలే బాచుపల్లి 18వ డివిజన్ కార్పొరేటర్ కొలను వీరేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇక మిగిలిన కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నెలఖారులోపు బీఆర్‌ఎస్ ఖాళీ అయ్యే పరిస్థితి ఉంది.

త్వరలో నిజాంపేట్ మేయర్..

నిజాంపేట్ మేయర్ కొలను నీలా గోపాల్‌రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీలో త్వరలో చేరేందుకు సిద్ధం అవుతున్నారు. ఇక స్వతంత్ర కార్పొరేటర్లకు నాయకుడిగా ఉన్న మాజీ సర్పంచ్ దయాకర్‌రెడ్డి సైతం కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇచ్చే అవకాశమే ఎక్కువగా ఉన్నట్లు సమాచారం.



మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్ వీరేందర్‌రెడ్డి

ఇప్పటికే నిజాంపేట్‌లో కీలక నాయకుడు కొలను శ్రీనివాస్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్‌లో చేరడంతో నిజాంపేట్‌లో బీఆర్‌ఎస్ ఖాళీ అయ్యే అవకాశం ఉంది.

కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీల్లో..

కొంపల్లి మున్సిపాలిటీలో మొత్తం 18 మంది కౌన్సిలర్లు ఉండగా అందులో బీజేపీ నుంచి బీఆర్‌ఎస్ నుంచి పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. అదే విధంగా దుండిగల్ మున్సిపాలిటీలో మొత్తం 28 మంది వరకు కౌన్సిలర్లు ఉండగా ఇక్కడ సైతం బీఆర్‌ఎస్ నుంచి కౌన్సిలర్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు రెడీ అవుతున్నారు. ఇప్పటికే ఈ కౌన్సిలర్లు మాజీ మంత్రి మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావులతో చర్చలు సైతం జరిపారు. ఏది ఏమైనా కాంగ్రెస్ పన్నిన వ్యూహం ఫలిస్తే కుత్బుల్లాపూర్‌లో ఆ పార్టీకి మంచి ప్రయోజనమే కలుగుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

భార్యతో గొడవపడి ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

జగద్గిరిగుట్ట: మద్యం మత్తులో భార్యతో గొడవపడిన భర్త మనస్థాపంతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగద్గిరిగుట్ట, దీనబంధుకాలనీకి చెందిన పోలా సందీప్(30),స్వరూప భార్యాభర్తలు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. సందీప్ హౌజ్ కీపింగ్ పనులు చేస్తుండగా స్వరూప గృహిణి. మద్యానికి బానిసైన సందీప్ తరుచూ మద్యం సేవించి భార్యతో గొడవ పడుతూ ఉండేవాడు. ఈ క్రమంలో ఈనెల 12వ తేదీన మధ్యాహ్నం తాగి ఇంటికి వచ్చాడు. కుమార్తె పుట్టిన రోజు తొందరలోనే ఉందని.. ఇలా ప్రతి రోజు తాగి రావద్దొని భార్య చెప్పడంతో ఆమెతో గొడవ పడి దాడి చేశారు.ఇంటి నుంచి వెళ్లిపోయిన స్వరూప తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చేసరికి బెడ్‌రూమ్‌లో ఉరేసుకుని వేలాడుతూ కనిపించాడు. వెంటనే స్థానికుల సాయంతో కిందకి దించి చూడగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. స్వరూప ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

షుగర్ రోగులకు ప్రత్యేక శిబిరం

కుత్బుల్లాపూర్: చింతల్ ప్రధాన రహదారిపై ఉన్న ఆర్ఎస్పీ ఆస్పత్రిలో మంగళవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మధుమేహం వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆస్పత్రి నిర్వాహకులు తెలిపారు. ఆస్పత్రిలో ప్రతినెలా 3, 19వ తేదీల్లో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

కట్ట మైసమ్మ ఆలయంలో అన్నదానం

కుత్బుల్లాపూర్: జీడిమెట్ల డివిజన్ పేట్‌బషీరాబాద్‌లోని కట్ట మైసమ్మ ఆలయం ఆవరణలో మంగళవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు వివేక్‌రెడ్డి, శైలజ దంపతులు ఏర్పాట్లను పర్యవేక్షించగా సుమారు 300 పైగా భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి భక్తుల సంఖ్య అధికంగా పెరుగుతూ వస్తోందన్నారు. అందుకు అనుగుణంగా భోజనాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని వివేక్‌రెడ్డి పేర్కొన్నారు.



కట్టమైసమ్మ ఆలయం వద్ద అన్నదానంలో పాల్గొన్న భక్తులు

రోడ్లపై అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలి



రంగ భుజంగ థియేటర్ల సమీపంలో మూలమలుపు వద్ద అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాలు, కాంక్రీట్ వ్యర్థాలు

రంగారెడ్డినగర్: ప్రధాన రోడ్డును ఆనుకుని వాహనాల రాకపోకలకు అడ్డంకిగా మారిన విద్యుత్ స్తంభాలతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. సుభాష్‌నగర్ పైపులైన్ రోడ్డులోని రంగ భుజంగ థియేటర్ల నుంచి షాపూర్‌నగర్ చౌరస్తాకు వచ్చే రోడ్డులో మూలమలుపులో నర్సాపూర్ రాష్ట్ర రహదారిపై హైటెన్షన్ విద్యుత్ స్తంభం అడ్డుగా మారింది. జీడిమెట్ల పారిశ్రామికవాడతో పాటు కుత్బుల్లాపూర్, సుచిత్ర ప్రాంతానికి ఈ మార్గం షార్ట్‌కట్ కావడంతో నిత్యం వందలాది మంది వాహనదారులతో పాటు భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే మూలమలుపు వద్ద అడ్డుగా ఉన్న స్తంభాలు, సిమెంట్ వ్యర్థాలతో వేగంగా వచ్చే వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ విషయాన్ని పరిశీలించి సంబంధిత అధికారులు వాటిని రోడ్డు పక్కకు జరపాలని పలువురు కోరుతున్నారు.